

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 28 అక్టోబర్ 2024 12 పేజీలు



# వరుస చోరీలు.. జనం బెంబేలు..!

- మండలంలో వరుస చోరీలతో ప్రజల ఆందోళన
- తాళం వేసిన ఇళ్లే టార్గెట్
- ఆలయాలను కూడా వదలని వైనం
- పోలీసుల నిఘా పెంచాలంటూన్న ప్రజలు



2లో..

సూర్య, గంభీరావుపేట

రాత్రి పగలు తేడా లేకుండా గంభీరావుపేట మండలంలో వరుస చోరీలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దొంగలు జనాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. తాళం వేసిన ఇళ్లతో పాటు ఆలయాలను కూడా వదిలిపెట్టడం లేదు. నెల రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో దొంగతనాలు జరిగాయి. దీంతో మండల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రుద్రవరంలో 80 వేల చేప పిల్లల విడుదలకు శ్రీకారం

సూర్య, వేములవాడ

2లో..

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- సూర్య కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్

2లో..

సూర్య, చందుర్తి





కొనుగోలు కేంద్ర ప్రారంభానికి జాప్యం ఎందుకు?

- సింగిల్ విండో చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీ అవ్వడమే రైతులకు శాపమా
- చందుర్తి కొనుగోలు కేంద్రాలపై ఎమ్మెల్యే నోరు విప్పకపోవడం ఆంతర్యమేమిటి

సూర్య, చందుర్తి

# రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు, 198 గ్రామాలతో జీవో జారీ
- రుడాకు డెలిగేషన్ పవర్స్ ఉంటాయా.!?




**సూర్య-గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంటు రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని(రుడా) ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. ఇందులో జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలతో పాటు ధర్మారం, పాలకుర్తి, అంతర్గాం, పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, రామగిరి, కమాన్ పూర్, మంథని ముత్తారం, మంథని మండలాలకు చెందిన 198 గ్రామాలను చేర్చింది. దీంతో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, రెవెన్యూ గ్రామాలు ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలోకి వచ్చాయి. రుడా ఏర్పాటుతో జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో చక్కటి ప్లానింగ్‌తో సమగ్రమైన మౌలిక వసతుల కల్పనకు వీలు అవుతుంది. అదే విధంగా గ్రామాల సుందరీకరణ, పట్టణాల విస్తరణ, రోడ్లు, నీటి సరఫరా, ఉపాధి అవకాశాలు మెరుగు పడే అవకావం ఉంది. కేంద్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధికి ఇచ్చే నిధులు జిల్లాకు ఎంతగానో ఉపయోగప డుతాయి. అంతేకాకుండా పట్టణాభివృద్ధిలో ప్రవేశ పెట్టే పథకాలు, ఉపాధి అవకాశాలు జిల్లా ప్రజలకు లభించే అవకాశం ఉంది. హైదరాబాద్ లాంటి (మిగతా 2లో)

# సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే తెలంగాణకు మనుగడ

2లో..

- రక్షణ విషయంలో రాజీ పడేది లేదు
- ఉద్యోగుల సంక్షేమంలో వెనుకాడం
- సీ అండ్ ఎండీ బలరాం నాయక్

సూర్య, సెంటినరీ కాలనీ



# వరుస చోరీలు ... జనం బెంబేలు..!

**సూర్య గంభీరావుపేట**

గత నెలలో ఠాణ పక్కనే ఉన్న ఓ ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువా కూడా పగలగొట్టి ఇంట్లోని వస్తువులు చిందర వందర చేశారు.ప్రజలు తాళం వేసి శుభకార్యాలకు బంధువుల దగ్గరికి వెళ్తుండడంతో ఇదే అదనుగా భావించిన దొంగలు పగలు రాత్రి అని తేడా లేకుండా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు.పలు గ్రామాలలో కొన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్న పనిచేయడం లేదు. ఇప్పటికైనా మండలంలో జరుగుతున్న చోరీలకు ఉన్నతాధికారులు అడ్డుకట్ట వేయాలని మండల వాసులు కోరుతున్నారు.

**- రెండు ఆలయాల్లో..**

కొద్ది రోజుల క్రితం మండల కేంద్రంలోని ఎల్లమ్మ మహంకాళి ఆలయాల్లో హుండీ పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలు హార్డ్ డిస్క్ ను కూడా దొంగిలించారు.

**- ముస్తఫా నగర్ లో..**

వారం రోజుల క్రితం ముస్తఫా నగర్ గ్రామంలో ఓ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న నగదు తో పాటు విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. ఇంటి ముందు ఉన్న కారుణ్య సైతం ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించారు.

**- మల్లారెడ్డిపేటలో ఒకే రాత్రి ఐదు ఇళ్లలో చోరీ..**

నాలుగు రోజుల క్రితం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఒకే రాత్రి అయితే ఇళ్లలో చోరీ జరిగింది. ఓ ఇంటికి తాళం వేసి ఉండడంతో పగలగొట్టి అద్దతులం బంగారు గొలుసు, 15తులాల వెండి గొలుసులు ఎత్తుకెళ్లారు. మిగతా నాలుగు ఇళ్లలో తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి చొరబడి బీరువాలో ఉన్న వస్తువులు సామాగ్రి చిందర వందల చేసి వెళ్లిపోయారు.

**- మద్యం దుకాణంలో..**

ఇటీవల లింగన్నపేట గ్రామంలోని ఎల్లమ్మ తల్లి మద్యం దుకాణం సెట్టర్ పగలగొట్టి దొంగలు చొరబడి రూ. 10వేల నగదుతో పాటు విలువైన మద్యం బాటిలను ఎత్తుకెళ్లారు.

**- చోరీలకు కళ్లెం వేస్తాం..**



వరుస చోరీలకు కళ్లెం వేస్తాం. రాత్రిళ్ళు పగలు సిబ్బందితో గస్తీ చేయిస్తున్నాం. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో ఐదు స్పెషల్ బృందాలను ఏర్పాటు చేశాము. ఒక బృందానికి ఐదు గ్రామాల చొప్పున పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఇళ్ల నుంచి బయటకు వెళ్లిన ఇతర ప్రాంతాలకు వెళ్లిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మీ కాలనీలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అనుమానం ఉన్న వారిపై తక్షణమే సమాచారం అందించాలి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

**- జె. శివకుమార్ ఎస్సై గంభీరావుపేట**

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**సూర్య వేములవాడ**

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంల నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల నాలుగవ తేదీన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్ఎండిలో చేప పిల్లల్ని విడుదల చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికులకు



ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. మిడ్ మానేరు జలాశ పరిధిలోని రుద్రావరం గ్రామంలో గతంలో కేజీ కల్చర్ చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించామని, మత్స్యకారులు ముందుకు వస్తే సబ్సిడీ ద్వారా కేజీ కల్చర్ చేపల యూనిట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. దానికి సరిపడా మార్కెటింగ్ అవకాశాలను కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక ధార్మిక క్షేత్రంగా విరజిల్లుతుందని, మన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే వేములవాడలో 50 కోట్లతో యారన్ డిపో, రాజన్న ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లా లోని 8642 మత్స్య కార్మిక కుటుంబాలకు చేతినిండా పని, ఆర్థికంగా ప్రగతిలోకి తీసుకువచ్చేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరులో మొత్తం 14 లక్షల పైచిలుకు చేప పిల్లలను విడుదల చేయనున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి విడుతలో 80 వేల చేప పిల్లలను ఈ రోజు విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్టీవో రాజేశ్వర్, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే తెలంగాణకు మనుగడ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే తెలంగాణకు మనగడని సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ నునవత్ బలరాం నాయక్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి జూబ్లీ ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబు సహకారంతో సింగరేణి సంస్థను ముందుకు తీసుకెళ్తామని అన్నారు ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా తన పీ.ఎ నెంబర్ కూడా అందుబాటులోకి ఇస్తానని అందరూ సమస్యలు వాట్సప్ ద్వారా కూడా తెలియజేయవచ్చునన్నారు. జూబ్లీ ఉత్సవాలు జరుపుతున్న సందర్భంగా ఓసీపీ-1 ప్రాజెక్టు 699 లక్షల టన్నుల బొగ్గు ను తీసి,రికార్డు సృష్టించిందని అన్నారు. ఈ ప్రాజెక్టు సింగరేణిలో ఒక ఆణిముత్యమని అన్నారు. ఎన్నో అవార్డులు సాధించి రికార్డులు సృష్టించిందన్నారు. ఇక రక్షణ విషయంలో ఎలాంటి రాజీపడమని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆయన కోరారు. మరో ముఖ్యఅతిథి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ సింగరేణిలో అత్యధికంగా లాభాల వాటా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని అన్నారు. కాంట్రాక్టు లేబర్ కు రూ.5000/-ల బోనస్ ఇప్పించామని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులను, ఉద్యోగులను జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, డైరెక్టర్ (పా)జీ. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, ప్రాజెక్టు ఆఫీసర్ నాలజల రాధాకృష్ణ, ప్రాజెక్టు ఇంజినీర్ విజయ భాస్కర్, ఏఐటీయూసీ సెక్రటరీ ఏం ఆర్.సి.రెడ్డి,ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోశాలను పరిశీలించిన ఈఓ కె వినోద్ రెడ్డి

**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణంలో కట్ట కింద ఉన్న గోశాలను రాజన్న ఆలయ రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి పరిశీలించారు. ఈ దందా కొత్తగా వచ్చి న 6 కోడెలను సమర్పించిన భక్తులతో ముచ్చ టించగా, తనకు కొడుకు పుడితే కోడెలను సమ ర్పిచుకొంటానని రాజన్నను మొక్కుకోవడం జరి ఒదని, కోరిన కోరిక తీరడంతో మొక్కును తీర్చుకొంటున్నట్లు భక్తులు ఈవోకు తెలిపారు. కోడెలను సకాలంలో మేతను వేయాలని, శుభ్రంగా ఉంచాలని ఉద్యోగులకు సూచించారు. సోమవారం సందర్భంగా యాత్రికులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున నందీశ్వర, లక్ష్మీ గణపతి ధర్మశాలను, అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించారు. వారి వెంట ప్రోటో కాల్, గదుల విచారణ పర్యవేక్షకులు జి అశోక్ కుమార్, గోశాల ఇంచార్జ్ వి పరమేష్ ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య చందుర్తి**

ఈనెల 23న సూర్య దినపత్రికలో ప్రచురితమైన కొనుగోలు కేంద్రాలలో జాబ్ ఎందుకు? కొనుగోలు కేంద్రాల పై నోరు విప్పని ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటి.. అనే శీర్షిక ద్వారా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు ఆదివారం రోజున సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని సనుగుల మూడ పెల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు సహనం పాటించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని చెప్పింది చేస్తుందని రైతుల సంక్షేమం కొరకు అహర్నిశలు ప్రభుత్వం కృషి చేస్తుందని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వమని రైతుల అభ్యున్నతికి పాటుపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు జలగం కిసాన్ రావు తిప్పని శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులు అధికారులు రైతులు అమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

**(మొదటి పేజి తరువాయి)**

మెట్రోపాలిటన్ పట్టణాలకే ఉన్న అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలు ఇప్పుడు జిల్లాలో కూడా అమలు చేసి, వాటి స్వరూపాలు మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి నిర్ణయం తీసుకున్నట్లు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఇదిలా ఉండగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఉడా)ల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై గందరగోళం నెలకొందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ 15నే గవర్నర్ పేరిట గెజిట్ నోటిఫికేషన్ సైతం విడుదల కాగా, ఈ సమాచారాన్ని ప్రభుత్వం రహస్యంగా ఉంచింది. అయితే, ప్రజాభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం హడావుడిగా నిర్ణయాలు తీసుకోవడం, రహస్యంగా ఉత్తర్వులు ఇవ్వడం వెనుక పదవులు, అధికారాల కోసమా.. లేక మరేదైనా మర్మమున్నదా? అన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రుడాకు పాలకవర్గం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే రాజకీయ నిరుద్యోగులకు వాటిలో చోటు కల్పించే అవకాశాలు లేకపోలేదు. జిల్లాలో పెరుగుతున్న పట్టణీకరణలో భాగంగా ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, మౌలిక సదుపాయాల వృద్ధిలో భాగంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నది. ప్రస్తుతం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు డెలిగేషన్ పవర్స్ లేవు. కలెక్టర్ ద్వారానే వెంచర్ల అనుమతులు జారీ చేస్తున్నారు. మరోవైపు ఆదాయం సైతం నేరుగా డీటీసీపీకి ఆన్‌లైన్‌లోనే బదిలీ అవుతుంది. కొద్ది కాలానికి ఆయా ప్రాంతాలను అనుసరించి ఆదాయాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు బదిలీ చేస్తున్నారు. ఆదాయ పంపిణీలో పారదర్శకత కనిపిస్తుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిస్థితి ఏమవుతుంది అనే చర్చ మొదలైంది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు డెలిగేషన్ పవర్స్ సంక్రమిస్తేనే వీటికి అర్థం ఉంటుందన్న వాదన కూడా వినిపిస్తుంది. ఒకవేళా అధికారాలను కట్టబెడితే ఎమ్మెల్యేలు అడ్డుకునే అవకాశాలు లేకపోలేదు. జిల్లా భౌగోళిక స్వరూపంలో దాదాపుగా మొత్తం పరిధి విస్తరించిన రుడా పరిధితో పాలకవర్గాలకు పెత్తనం చెలాయించే అవకాశం దక్కుతుందా.. లేదా అనే అనుమానాలను పలువురు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**- జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్**

**సూర్య- కోరుట్ల**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దని జగిత్యాల జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలో కోరుట్ల, కథలాపూర్ ,మేడిపల్లి, భీమారం మండలాలకు సంబంధించిన సహకార సంగంకార్య దర్శులు, ఫ్యాక్స్ ఇన్చార్జిల తో నిర్వహించిన సమావేశంలో డిసిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక వసతులను కల్పించి, ఏ లాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతులతో మర్యాదగా వ్యవహరించాలని సూచిం చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్ సిహెచ్ మల్లేశం, వేణుమాధవ్ తోపాటు ఆయా మండలాల సహకార సంఘం కార్యదర్శులు, సి ఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్ళకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు కోడళ్లకుతెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు ఆ కొడుకులు, కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,



బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన రాయికంటి మనెమ్మను ఆమె పెద్ద కుమారుడు, పెద్ద కోడలు, చిన్న కొడుకు, చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని, మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు చెలుముల రాజయ్య, భాగ్యమ్మ లను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు, కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన కామారపు లచ్చుమ్మ ను ఆమె ఇద్దరు కూతుళ్లు పోషించడంలేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం, వి.ప్రకాశ్ రావు,పట్టణ ఆద్యక్షుడు పి.సతీశ్ రాజ్, ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారు.

# వైద్యులు సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా ప్రజల్లో గుర్తింపు

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

వైద్యులు సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా ప్రజల్లో గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పారిశుధ్య కార్మికులకు ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమాజంలో అంతర్భాగం, వారిపై సమాజంలో చిన్న చూపు వద్దన్నారు. కార్మికుల వల్లనే పట్టణం పచ్చదనం, పారిశుధ్యం, పరిశుభ్రం ఉంటుందని తెలిపారు.




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ మెగా వైద్య శిబిరం అభినందనీయం, ఉచిత పరీక్షలు, మందులు అందించడం సంతోషం అన్నారు. 9 విభాగాల్లో 45 మంది వైద్యులు పాల్గొన్నారని తెలిపారు. దూర, మారుమూల ప్రాంతాల్లో సీనియర్ సిటిజన్‌లకు కూడా ఉచిత క్యాంప్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బస్ కూడా ఉందని, ఉపయోగించుకోవాలని కోరారు. వైద్య పరీక్షల్లో ఏమైనా వ్యాధులను గుర్తిస్తే వారికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటా అని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా వైద్యాధికారి డా. సమీయొద్దీన్, ఐ ఎం ఎ అధ్యక్షులు జి.హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్,కోశాధికారి డా.సుధీర్ కుమార్, స్థానిక కౌన్సిలర్ క్యాధాసు నవీన్,మెప్మ ఏ వో శ్రీనివాస్, డా.శంకర్, డా.రామకృష్ణ, కౌన్సిలర్లు చుక్క నవీన్,అల్లే గంగసాగర్, నాయకులు కోలగాని సత్యం,శరత్ రావు, దాసరి ప్రవీణ్,చెట్పల్లి సుధాకర్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, వైద్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ప్రమాణస్వీకారం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని కొల్వాయి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ సమీపంలో ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకా రం చేశారు. జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అద్యక్షుడు మైలారపు లింబాద్రి రేగొండ రమేష్‌తో అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, రాజకీయంగా ఎదగాలని స్వచ్ఛంద సేవలు చేయాలని అన్నారు. మారుమూల ప్రాంతమైన బీర్పూర్ అద్యక్ష ప్రమాణ స్వీకారం కు రావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆలయం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మపురి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరగాయల సంతోష్, మాజి అద్యక్షుడు పాత రమేష్, సారంగాపూర్ అధ్యక్షుడు రాజన్న ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించినారు. అధ్యక్షుడుగా రేగొండ రమేష్, ఉపాధ్యక్షుడుగా అనంతుల సత్తయ్య, గౌరవ అధ్యక్షులుగా అక్కిన పెల్లి రాజయ్య, ప్రదాన కార్యదర్శి అక్కిన పెల్లి రాము, కోశాధికారిగా గుండ రమేష్, సాంకేతిక సలహాదారు కాసం వేణు గోపాల్, జిల్లా సభ్యులుగా కాసం మల్లేశం నియామకం అయినారు.

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా దుండగుల వంశీ

**సూర్య జగిత్యాల అర్బన్**

బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన దండుగుల వంశీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందని, ఇట్టి సమావేశంలో దుండగుల వంశిని జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నీలం వెంకటేష్ సూచన మేరకు నియమించినట్టు వివరించారు.

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

**సూర్య మల్యాల**



ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజ నేయ స్వామి వారిని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణ రావు ఏఈఓ అంజయ్య మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పర్యవేక్షకులు గుండి హరిహర నాథ్ చంద్రశేఖర్ చెక్కిళ్ళు అశోక్ ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యక్షుడుగా వేణుగోపాల్ నియామకం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ గ్రామానికి చెందిన అక్కిన పెల్లి వేణుగోపాల్ ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా జిల్లా అద్యక్షులు మైలారపు లింబాద్రి ఆదివారం నియామక పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంప శ్రీనివాస్, శ్రీకాంత్, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మపురి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరగాయల సంతోష్, సారంగాపూర్ అధ్యక్షుడు రాజన్న, మాజి అద్యక్షుడు పాత రమేష్, బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్, రాజయ్య, రాము, మండల ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు జగిత్యాల విద్యార్థుల ఎంపిక

**సూర్య జగిత్యాల**



జాతీయస్థాయి పోటీలకు జగిత్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు బండి లాస్య ప్రియ, ఏస్. మహేష్‌లు ఎంపిక అయ్యారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలబాలికల తైక్వాండో చాంపియన్ షిప్‌లో వీరు బంగారు పతకాలు సాధించి వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మి రాం నాయక్ తెలిపారు. విద్యార్థులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఛైర్మెన్ మంచాల కృష్ణ,బండి విజయ్, వోదెల గంగాధర్, నల్వాల అశోక్, పులి శ్రీను,కోరుకంటి శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

### మహిళా సమాఖ్యకు భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను జగిత్యాల అర్బన్ మండలం అక్షర మహిళ సమాఖ్య సభ్యులు ఆదివారం కలిశారు. జగిత్యాల అర్బన్ మండల మహిళా సమాఖ్య కు భవనం లేనందున ఇబ్బందిగా ఉందని, కావున అర్బన్ మండల మహిళా సమాఖ్య కు భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయగలరని వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,దేశవేని గంగాభవాని, కళావతి, అంబటి జమున, సుమలత, దుంపేట విజయ, లక్ష్మి, లత ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

### ఈ పంచాయితీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా సంతోష్

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయితీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పల్లికొండ సంతోష్ ఈ పంచాయతీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శి గా డి. రమేష్, ఉపాధ్యక్షులు గా ఎన్. వెంకటరమణ, ఎస్. మౌనిక, కోశధికారిగా ఎం. అరుణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు గా టి. నితీష్, ఎల్, మధు, బి, సంతోష్, కార్యవర్గ సభ్యులు గా రాంప్రసాద్, శివలలు, వేణు, రాజు ను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా పల్లికొండ సంతోష్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

### వంగ మహేందర్ రెడ్డిని గెలిపించండి

**- పీఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**




పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో డిఎస్సి 2024 నూతన ఉపాధ్యాయుల సమ్మేళనం-విద్యా సదస్సును ఆదివారం నిర్వహించారు.ముఖ్య అతిధి పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావం తో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల మనుగడ కు కృషి చేయాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను మేధావుల తీర్చి దిద్దాలని అన్నారు.ఉపాధ్యాయుల ఎన్నో సమస్యలను పీఆర్టీయు సంఘం పరిష్కరించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పాఠశాలల అభివృద్ధికి పీఆర్టీయు అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని ఉపాధ్యాయులను, సభ్యులను కోరారు. కేజిబివి లో పని చేసే మహిళా ఉపాధ్యాయులకు క్యాజ్వేల్ సెలవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. విద్య రంగంలో ఉన్న జీవోల పట్ల, సర్వీస్ సంబందించిన విషయాలను పుట్ట శ్రీనివాస్ రెడ్డి నూతన ఉపాధ్యాయులకు అవగహన కల్పించారు. పిఆర్టీయు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన 290 మంది నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట అధ్యక్షులు ఇంద్ర సేన రెడ్డి, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు సురేఖ, జయప్రద, శశికళ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు పరిష్కరించండి



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పోరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడేట్ అయి, డిపెండెంట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు బాధలు తగ్గించాలని కోరుతూ సెంటినరీ కాలనీ వచ్చిన సి అండ్ ఎండి బలరాం నాయక్ ఆదివారం బాధితులు వినతిపత్రం అందించారు. మారు పేర్లపై ఉద్యోగం చేసినారని, రెండు పేర్లు ఉన్నాయనే కారణంతో దరఖాస్తు చేసుకున్న మాకు డిపెడేంట్ ఉద్యోగమును ఇవ్వకుండా, గత 15 సంవత్సరాల నుండి మమ్ముల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక, ఎలాంటి ఉపాధి మార్గం లేక మేము ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ, కుటుంబ పోషణ భారంగా వెళ్లదీస్తున్నామని అన్నారు. గతంలో మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని సింగరేణి యాజమాన్యం, కార్మిక జాతీయ సంఘాలు కలిసి లేబర్ కమిషన్ వారి సమక్షములో ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కావున దయార్ధహృదయులైన తమరు మాయందు దయతలచి, మా విన్నపాన్ని మన్నించి మాయొక్క కుటుంబ, ఆర్థిక ఇబ్బదులను పేద్దమనసుతో అర్థం చేసుకొని మాకు సత్వరమే ఉద్యోగ నియామకం కల్పించలని కోరారు. మమ్ముల్ని మా కుటుంబాలను ఆదుకోగలరని తమరిని వినయపూర్వకంగా వేడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలకృష్ణ గౌడ్ బొద్దుల రంజిత్ కుమార్ మాచర్ల నవీన్ కుమార్ గౌడ్ శ్రావణ్ సంతోష్ గౌడ్ శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ ధ్యానంతో ఒత్తిడి నుండి ప్రశాంతత

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పిరమిడ్ ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరమై ప్రశాంతత కలుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని స్థానిక వైశ్య భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పిరమిడ్ ధ్యాన మెగా శాకాహార సద్భావన,మైత్రేయులందరి అహింసా విజయ వేడుకలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ పిరమిడ్ ధ్యానం యొక్క ప్రారంభకులకు అత్యంత ప్రభావంతమైన అధిక శక్తి వాతావరణాలు అందిస్తాయని ఎంతోమంది ధ్యానంతో తీవ్రమైన ఒత్తిడి దూరం చేస్తుందని ఎంతోమంది వ్యక్తులు తమ శరీరానికి విశ్రాంతిని అనుభవిస్తున్నారని అన్నారు. పిరమిడ్ ధ్యాన మెగా శాకాహార సద్భావన సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిరమిడ్ ధ్యాన మెగా శాకాహార సద్భావన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్‌ను కార్పోరేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



ప్రభుత్వం రురల్ అర్బన్ అథారిటీ అభివృద్ధి సంస్థ ఏర్పాటు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో, ఐటీ శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి ముందు వరుసలో మనం ఉన్నాం, గోదావరిఖని నగరాన్ని సుందరికరించడాని, 260 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది, ఇటు మెడికల్ కాలేజిని మరింత విస్తృత పర్చుడానికి పీజీ కాలేజీ మరియు డెంటల్ హాస్పిటల్ కోసం కూడా ప్రతిపాదనల చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్బన్ అథారిటీ అభివృద్ధి సంస్థ ను కూడా ఏర్పాటు చేసుకోబోతున్నాం దానికి సంబంధించిన జి.ఓ కూడా విడుదల చేసిన ముఖ్యమంత్రి సంబంధిత మంత్రి వర్యులు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే తో పాటుగా బత్తల రాజేష్ మారెల్లి రాజిరెడ్డి గుండేటి రాజేష్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా స్వరూప గార్డెన్‌లో నవంబర్ మూడో తేదీన జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ చింతపండు మహేందర్, తదితరులు హాజరుకా నున్నారని కావున పెద్దపల్లి జిల్లా లోని మున్నూరు కాపు సంఘం నాయకులు, వివిధ గ్రామాల కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మున్నూరు కాపు జిల్లా యువత అధ్యక్షులు తోగరి సురేష్, రామగిరి మండలం మున్నూరు కాపు యువత అధ్యక్షుడు చీటీ సందీప్, ఆకుల నారాయణ పటేల్, శివ పటేల్, సైన్ల సత్యనారాయణ పటేల్ తదితరులు ఉన్నారు.

## రామగిరి ఖిల్లా ను సందర్శించిన రిజిస్టర్ కే.వెంకటేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సతీమణి రాష్ట్ర పోలీస్ విభాగంలో అకౌంటెంట్స్ అధికారిగా పనిచేస్తున్న రామలక్ష్మి తో కలిసి చారిత్రాత్మకమైన నటువంటి రామగిరి కిల్లాను ఆదివారం సందర్శించారు. నాలుగు గంటల పాటు రామగిరి కిల్లాను పర్యటించిన రిజిస్టార్ చరిత్రాత్మకమైనటువంటి కట్టడాలను ప్రదేశాలను తిలకించి ముగ్ధులైనారు. ఆయన వెంట రిజిస్టార్ పిఏ భాస్కర్ జేఎన్టీయూ మంథని పరిపాలన అధికారి సుమన్ ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- ఇచ్చిన హామీలను అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి వారికి బంధువుగా మారాలి**

**- ఉద్యమకారుల మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి**

**సూర్య ముత్తారం**




ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి వారి బంధువుగా మారాలని ముత్తారం ఉద్యమకారుల మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మహిళా మండల అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మి అన్నారు. ఆదివారం ముత్తారం ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఒక కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అదేవిధంగా కళాకారులకి సాంస్కృతిక సారధిలో వంద మందికి ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేదలను గుర్తించి పది శాతం ఇండ్లు కేటాయించాలన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకొని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుతో పాటు ఉద్యమ కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వృద్ధ కళాకారులకు పెన్షన్ కల్పించి, కళాకారులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు బర్ల నరేష్, కార్యదర్శి అల్లం తిరుపతి, తూటి లక్ష్మణ్, కలవేన బాలమల్లు, తోట సత్తయ్య పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



నూతన వస్త్రాలంకరణ వేడుకలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారిని ఆశీర్వదించారు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన రాములు శ్రీమాన్య గార్ల కూతురు కీర్తన నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్ తదితరులు పాల్గొన్నారు .

## జేఎన్టీయూ కళాశాలలో జిమ్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జెఎన్టియుహెచ్ యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల హస్టల్లో 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావు శనివారం రాత్రి ప్రారంభించారు. జిమ్ ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని బాలికలు ఫిట్గా ఉండాలని రిజిస్ట్రార్ సూచించారు. బాలుర హస్టల్లోను జిమ్ ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా రిజిస్ట్రార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సాపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జ రమణ, పరిపాలనాధికారి సుమన్, ఉద్యోగులు, విద్యార్థినులు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన రాసబత్తుల వెంకటేష్ (22) అనే యువకుడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాసబత్తుల వెంకటేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 14న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తాను పురుగుల మందు తాగినట్లు సెల్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు, మిత్రులకు సమాచారం తెలియజేశాడు. అతని ఆచూకి కనుక్కుని చికిత్స కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి బాగాలేక పోవడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం వెంకటేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తల్లి తన కుమారుడు వెంకటేష్ కు కడుపు నొప్పి తో పాటు కిడ్నీ చెడిపోవడంతో వైద్యానికి డబ్బులు లేక మనస్థపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పాడ్డాడని పిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మీ సేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య మంథని**



తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మీసేవ నిర్వాహకులు తమ సమస్యల గురించి పోస్టర్ ఆవిష్కరించారు. ఆదివారం మంథని పట్టణం ఎస్ఆర్ఆర్ మీసేవ సెంటర్ లో మీసేవ ఆవిర్భవమై 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మీ సేవ నిర్వాహకులు పడుతున్నటువంటి ఇబ్బందుల గురిం చి వచ్చే నెల 4 తేదిన హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్ వేదికలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మీసేవ నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐటీ సెక్రటరీ, డిప్యూటీ డైరెక్టర్ జన రల్ యు ఐ డి ఏ ఐ, మీసేవ కమిషనర్, టీజీటీఎస్ చైర్మన్, ఈఎస్డి డిప్యూటీ డైరెక్టర్లు, టి జి టి ఎస్ టి జి ఆన్లైన్ అధికారులు రానున్నట్లు వారు తెలిపారు. మీసేవ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు అట్టెం రాజేందర్, సభ్యులు ప్రయాకర్ రావు చంద్రశేఖర్(శ్యామ్), బండారి రమేష్, పర్శవెన సతీష్, పుప్పాల సతీష్, మేడి వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబుచే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**సూర్య మంథని**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్లు మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 9గంటలకు, మంథని ఎఎంసీ కేంద్రాన్ని 9.30 గంటలకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని తెలిపారు.

# నిండు గర్భిణికి చేయూతనందించిన సబ్బని వెంకట్

**సూర్య, హుజురాబాద్**

నిండు గర్భిణికి వైద్యం అందించాల్సిన డాక్టర్లు తమ బాధ్యత మరిస్తే ఆపదలో ఉన్న నిండు గర్భిణికి రక్తం అందేలా చేసి ఆమె సుఖ ప్రసవం కావడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు ప్రముఖ సామాజిక వేత్త, జెన్ ప్యాక్ట్ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్. వివరాలలోకి వెళితే హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దుబాసి వెన్నెల పురిటి నొప్పులతో అపస్మారక స్థితిలో డెలివరీ కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే క్రిటికల్ కేర్ సదుపాయాలు లేవని, తల్లి, బిడ్డ ఆరోగ్యానికి గ్యారంటీ ఇవ్వలేమని సిబ్బంది చెప్తే, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని హన్మకొండకి మిషన్ హాస్పిటల్‌కి అంబులెన్సులో తరలించారు. మిషన్ హాస్పిటల్ లో రక్తం అవసరం కాగా కాంగ్రెస్ నాయకురాలు వేముల పుష్పలత రక్తం కోసం సబ్బని వెంకట్‌ను సంప్రదించగా ఆయన రక్త సహాయంతో పాటు, వెంటనే



మిషన్ హాస్పిటల్ సూపరిండెంట్, సిబ్బందితో మాట్లాడి సర్జరీ కి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయించారు. సర్జరీ సజావుగా జరిగి వెన్నెల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. సకాలంలో స్పందించి నిండు గర్భిణికి చేయూత అందించిన సబ్బని వెంకట్ సహృదయతకు వెన్నెల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో తమకు ఆపద్బాంధవుడిలా ఆయన స్పందించారని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులు వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ లో వంద పడకల ఆసుపత్రి ఉండి కూడా సరైన సౌకర్యాలు, వైద్యులు లేకపోవడం, ఇతర ప్రాంతాలకు రోగులు వెళ్ళవలసిన దుస్థితి ఉందని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఇతర నాయకులు స్పందించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని అన్నారు. నాయకులు రాజకీయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం సరికాదని అన్నా రు. నాయకులు మాటలు కాకుండా చేతల్లో చూపితే ప్రజలు హర్షిస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 10 కోట్లు దాటిన బిజెపి సభ్యత్వం

**- మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు**

**సూర్య, జమ్మికుంట రూరల్**



ప్రపంచ దేశాలకు భారతదేశం దిక్సూచి అని, అది భారత ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమైందని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. బిజెపి ఆన్ లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని 211 పోలింగ్ బూతులలో ప్రతి ఇంటికి పోతూ సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ముందు ఉందని, అదే విధంగా జమ్మికుంట మండలం విషయంలో కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చిన్నమాది నరసింహారావు, పుల్లూరు ఈశ్వర్, వాసుదేవ రెడ్డి, కైలాసకోటి గణేష్, భీమిలి కిషన్ రావు, కావిటీ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలు అమలు చేయండి

**సూర్య, వీణవంక**



ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల మండల ఫోరం అధ్యక్షుడు పేరుమాండ్ల సంపత్ డిమాండ్ చేశారు. ఆదివారం వీణవంక ఉద్యమకారుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 250 గజాల స్థలం, పెన్షన్ లను వెంటనే అమలు చేయాలని, వచ్చే శాసనసభ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తాము చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమ కారులను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కండె మహేందర్, సంఘి గట్టయ్య, చింతల రాజిరెడ్డి, కుమార్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు, ఎల్‌ఓసి ల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన వేముల సాగర్ అనారోగ్యానికి గురై చికిత్స పొంది, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ ద్వారా దరఖాస్తు చేసుకోగా ఇటీవల ప్రభుత్వం నుండి 60 వేలు మంజూరు అయ్యాయి. ఆదివారం ప్రణవ్ చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఇదిలా ఉండగా మల్ల న్నపల్లి గ్రామానికి చెందిన అమ్ముల కొమురమ్మ, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనుకయ్య లు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం వైద్య ఖర్చులు కోసం ప్రణవ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా కొమురమ్మకు లక్ష, కనకయ్యకు రెండున్నర లక్షల ఎల్‌ఓసిలు మంజూరు కాగా బాధితులకు ప్రణవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, నాయకులు ఏలె మధుసూదన్, పోతరవేన సతీష్, పత్తి సమ్మిరెడ్డి, పర్లపల్లి ప్రసాద్, మండల గట్టయ్యతో పాటు గెల్లు కొమురయ్య, మండల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫీజులను పెంచాలనే ఆలోచనలు వెనక్కి తీసుకోవాలి

**- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ వార్షిక ఫీజులను 100% పెంచాలనే ఇంటర్ బోర్డు ఆలోచన వెనక్కి తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ప్రభుత్వాని కోరుతుంది. ఈ విద్యా సంవత్సరం మార్చిలో నిర్వహించే పరీక్షలు కొరకు ఫీజును 100% పెంచాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలి. ప్రస్తుతం 500 రూపాయలు ఉన్న ఫీజును 1500 లేదా 1400 రూపాయలు వరకు పెంచాలనే ఆలోచనతో ఇంటర్ బోర్డు ప్రభుత్వాని ప్రతిపాదనలు పంపడాని పునారలోచన చేయాలి. రాష్ట్రంలో ఈ పరీక్షలు రాస్తున్న 9లక్షల మంది విద్యార్థులకు ఇది భారంగా మారుతుందని తక్షణమే ప్రభుత్వం ఏలాంటి ఫీజును పెంచకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టండి

**- కాంగ్రెస్ డిమాండ్**

**సూర్య, హుజురాబాద్**




ప్రజల చేత ఎన్నుకోబడిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో తక్కువ రోజులు ఉంటున్నాడని హైదరాబాద్ లోనే ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. హైదరాబాద్ లో తిరిగిన పెద్ద నాయకులను విమర్శించిన కౌశిక్ రెడ్డి పెద్ద నాయకుడు కాలేదని, ప్రజల కష్టనష్టాలలో పాలుపంచుకున్న వాడే పెద్ద నాయకుడని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జీ ప్రణవ్ బాబును విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి చేస్తున్న అక్రమాలు త్వరలోనే బయటపెడతామని వారన్నారు. కొండల్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత నిధులు రాక దళితులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఎమ్మెల్యే స్పందించి నిధులు వారికి అందేలా చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రణవ్ నాయకత్వంలో పనిచేస్తుందని అన్నారు. ఎన్నో నిధులు త్వరలోనే ఈ ప్రాంతానికి ప్రభుత్వం ద్వారా అందుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, నేరెళ్ల మహేందర్ గౌడ్, కొల్లూరు కిరణ్ కుమార్, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, మిడిదొడ్డి రాజు, తునికి రవి, గంటా కిరణ్ రెడ్డి, కెఆర్ బిక్షపతి, ఎండి చాంద్ పాషా, పుల్ల రాధ, బుర్ర రేణుక, ఎండి. రియాజ్, సొల్లు సునిత, షిలగాని లక్ష్మి, సునిత, రిబ్కా లత తదితరులు పాల్గొన్నారు.

## చిగుర్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**సూర్య కొత్తపల్లి**



బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన కొత్తపల్లి పట్టణానికి చెందిన చిగుర్ల శ్రీనివాస్ కు కొత్తపెల్లి పట్టణ యువత ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణానికి చెందిన చిగుర్ల శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సు

**- డిఎం రవీంద్రనాథ్**

**సూర్య, హుజురాబాద్**

గురు పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఆరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేయు భక్తుల కొరకు హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక సూపర్ లక్సరీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. నవంబర్ 13న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ నుండి బయలుదేరి హైదరాబాద్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకంలో గల వరసిద్ధి వినాయకుని దర్శించి అనంతరం వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకుని నవంబర్ 14వ తేదీ రాత్రి అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరిప్రదక్షిణ పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణంలో నవంబర్ 15 వ తేదీ సాయంత్రం బయలుదేరి 16 తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధిని దర్శించి అనంతరం హుజురాబాద్‌కు అదే రోజు సాయంత్రం చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో నాలుగు దేవాలయల ప్రయాణానికి అన్ని ఛార్జీలు కలుపుకుని పెద్దలకు రూ. 4500, పిల్లలకు రూ. 3800 రూపాయలు ఛార్జ్ చేస్తున్నట్లు, భక్తులు వసతి, భోజనం, దేవాలయ దర్శనం ఖర్చులు సొంతంగా భరించుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకై డిపో కార్యాలయంనందు గాని ఫోన్ నెంబర్లు 9959225924, 9794833971, 9866117385, 9247159535 నందు సంప్రదించాలని, అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్ ప్రాంత వాసులు ఈ సౌకర్యం వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## అన్నప్రసాద కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా మానేరు లయన్స్ క్లబ్ కార్యదర్శి ముత్యం శంకర్ గౌడ్ తండ్రి ముత్యం వీరయ్య గౌడ్ 7వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్నప్ర సాద వితరణ చేయడము జరిగినది. అదేవిధంగా శక్తి సదన్ లో పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్, ఇరుకుల్ల మాజీ ఉప సర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ మా నాన్న మమ్మల్ని ఎంతగానో తీర్చిదిద్దారని వారి కష్టం వల్ల మేము ఇప్పుడు ఉన్నతస్థిలో జీవిస్తున్నామని వారు బతికున్నప్పుడు ఎంతో మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారని వారి ఆశయాల కనుగుణంగా వారు మా మధ్య లేకున్నా వారి ఏడవ వర్ధంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్ ముత్యం శంకర్ గౌడ్‌తో పాటు లయన్ రావి కంటి కృష్ణ, కిషోర్, పాత శేఖర్, కిషన్,బూర్ల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం సదస్సును జయప్రదం చేయండి

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నవంబర్ 3న హుజురాబాద్ సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జరిగే పౌర సమాజంతో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీజేఎస్, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఎమ్మెల్సీ గా నియామకమై మొదటిసారిగా హుజురాబాద్ పట్టణానికి వస్తున్న సందర్భంగా టీజేఎస్, పౌర, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పౌర సమాజంతో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమం నిర్వహిస్తుట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ ముక్కెర రాజు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, మార్త రవీందర్, భీమోజు సదానందం, కొత్తూరి రమేష్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, సొల్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన ట ఎం కే జే ఎఫ్ అధ్యక్షులు

**సూర్య కరీంనగర్ టౌన్**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదల వెంకటరమణ పటేల్, సుమ పటేల్ నివాళులర్పించారు. ఆదివారం నగరంలోని గంగుల నివాసంలో మొదట లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కమలాకర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



# మండలంలో ఎర్ర జెండాకు పూర్వ వైభవం తీసుకువద్దాం

## -పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే - గ్రామ గ్రామానా సిపిఎం పార్టీని నిర్మిస్తాం - సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ మహా సభలకు ముఖ్య అతిధులు జిల్లా కమిటీ సభ్యులు ఎగుమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడు తూ పేద ప్రజల కార్మికుల పక్షాన నిలబడి పోరాడే జెండా ఎర్రజెండా అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన నిర్మించి పేద ప్రజలకు అండగా నిలబడేలా పార్టీని నిర్మిస్తామన్నారు, వీర్నపల్లి మండలంలో ఎర్ర జెండాకు మరొకసారి పూర్వ వైభవం తీసుకొద్దామని అన్నారు మండలంలో పేద ప్రజలు కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు మండలంలో ఇల్లు లేని నిరుపేద




ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల సమయంలో ఇస్తామన్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి మహిళల ఇస్తామన్న డబ్బులనువెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, రైతు రుణమాఫీ రాని రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు,రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు,రేషన్ కార్డు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. మండలంలో పోడు వ్యవసాయం చేస్తున్న నిరుపేదలకు ఎస్సీ బీసీ ఎస్టీ లకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో వెంకట్రాయిని చెరువులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలం ఏర్పాటు చేసి 8సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ కార్యాల యలకు పక్క భవనాలు లేవని పక్క భవనాలు నిర్మించాలని అన్నారు. పేదలలు ఉన్నత వైద్యం అందించడం కోసం 30పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు పైన సమస్యలు ప్రభుత్వం పట్టించుకొకపోతే భవిష్యత్తులో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) పేదల పక్షంగా నిలబడి పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ సభ్యులు, గుంటుకు నరేందర్, భూక్యా వెంకట్, రాజేల్లయ్య,దేవయ్య చంద్రయ్య, జాఫర్, అంజయ్య, మనోజ్, దినకర్, రాములు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రిలే నిరాహారదీక్షలు

## - తాజా మాజీ సర్పంచ్ల JAC కమిటీ

**సూర్య రాజన్న సిరిసిల్ల జిల్లా**

తాజా మాజీ సర్పంచ్ల JAC కమిటీఆధ్వర్యంలో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రిలే నిరాహార దీక్షలు షెడ్యూల్ ప్రకారం 10వ రోజు ఉరితాడుతో నిరసన జిల్లా కార్యవర్గ కమిటీ రిలే నిరాహారదీక్షలో కూర్చోవడం జరిగింది. వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం గారు మాట్లాడుతూ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించే విషయంలో ఉద్యమానికి మద్దతు ఉంటదని, మరియు న్యాయ సమస్యలు ఏదైనా ఉంటే వాటికి కూడా న్యాయవాదుల పక్షాన మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. మాజీ గవర్నమెంట్ ప్లీడర్ పోత్తూరి అనిల్లి గారు,



BJP వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు గారు మరియు జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ గారు మాట్లా డుతూ సర్పంచ్ల న్యాయమైన డిమాండ్ పెండింగ్ బిల్లులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో సర్పంచులు చేసే ఉద్యమానికి మా పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. సిరిసిల్ల జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది నర్మెట రమేష్ గారు, అనిల్ గారు సర్పంచుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేయడం జరిగినది. వీరికి తాజా మాజీ సర్పంచ్ల JAC కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి, కోశా ధికారి వన్నమనేని వంశీకృష్ణ రావు, కార్యద ర్శిలు, గున్నాల లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, చల్ల నారాయణ,తాడేపు ఎల్లం,కోల నరసయ్య, పడి గల రవీందర్, తదితర జిల్లా సర్పంచులు పాల్గొనడం జరిగింది.

# జిఒ 317 బాధితులందరికీ న్యాయం చేయాలి

## - పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలి - టిఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో యూటీఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఐదు వాయిదాల కరువు భత్యం(డిఎ) పెండింగ్లో ఉండగా ప్రస్తు తం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయ డం, జిఒ 317 సమస్యలపై దాటవేత వైఖరి పట్ల రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసి స్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా యూటీఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరిస్తామని, జిఒ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై వత్తిడి చేయకుండా ఓపిక పట్టాము. సగం మందికైనా నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తున్నం దుకు సంతోషిం చాము. జిఒ 317 సమస్యలపై మంత్రివర్గ ఉపసం ఘాన్ని నియమిం



చినందున సమస్య లన్నీ సానుకూలంగా పరిష్కరిస్తారని ఆశిం చినవారికి కమిటీ సిఫార్సులు తీవ్ర నిరాశను కలిగించాయి. భార్యాభర్తలు, ఆరోగ్య కారణాలతో బదిలీలకు జిఓలోనే అవకాశం ఉన్నదని, స్థాని కత కోల్పోయిన వారి గురించి నిర్ణయం చేయ కపోతే కమిటీ వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్ని స్తున్నారు. సిపిఎస్ రద్దు గురించి ఊసే లేదు. రెండేళ్ళుగా వేలాది బిల్లులు క్లియర్ కావటం లేదు. వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు కరువు భత్యం ప్రకటించబడుతుంది. గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటిం చటం లేదు. ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటిం చటం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వం మూడు వాయిదాలు బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చా క మరో రెండు వాయిదాలు వచ్చి చేరాయి. కనీసం రెండు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క వాయిదా డిఎ మాత్ర మే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించు కోలేకపోతున్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని అయన ప్రశ్నించారు. డిఎతోపాటు జిఒ 317 సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని, ఇతర సమస్యల పరి ష్కారం కోసం ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సమస్య లన్నింటినీ కాలయాపన లేకుండా పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.

# ఉద్యమ కళాకారులను ఆదుకోండి

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లిలో ఉద్యమ కళాకారులు సమా వేశమ ఏర్పాటు చేశారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వములో 10 సంవత్సరాలు మాకు న్యాయం జరగలేదు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయందు దయతలంచి ఉద్య మ కళాకారులను గుర్తింపు నకు ఒక కమిటీ వేసి కళాకారులను తక్షణమే ఆదుకోవాలని కోరనై నది. ఈ కార్యక్రమములో ఉద్యమ కళాకారుల మం డల కమిటీ కనపర్తి హనుమాన్లు సహాయ కార్యదర్శి రాజన్న సిరిసిల్ల జిల్లా మొగులోజు లక్ష్మీరాజం బోయిన్పల్లి మండల కళాకారులు అధ్యక్షులు, మండల కార్యదర్శి బిల్ల వెంకనర్సు, సావనపల్లి లక్ష్మీనారాయణ, గాయకులు బిల్లా శంకర్, తబలిస్ట్ బిల్లా కమలాకర్ గాయకులు మగులోజి రమేష్, కళాకారుడు మొగులోజి ఆంజనేయులు, కళాకారులు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక గురువు సోమయ్య ఆకస్మిక మృతి

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి బాప్టిస్ చర్చ్ పాస్టర్ రెవ బాడిగ సోమయ్య హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆది వారం మృతి చెందాడు. సుమారు 50 సంవత్సరాల క్రితం కరీంనగర్ జిల్లాలోని కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సేవ చేయడానికి, ప్రజలను శాంతియుత మార్గంలో నడిపించడానికి వేల మందికి క్రీస్తు సువార్తను ప్రకటించి మంచి మార్గంలో నడిపిస్తూ వేల కుటుంబాలలో వెలుగులు నింపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆధ్యాత్మిక సేవలో తనదంటు చెదరని ముద్ర వేసుకున్న ఆయన అందరితో మంచి పేరు తెచ్చుకున్నాడు. ఆయన మృతితో ఆయన కుటుంబ సభ్యులు, ఆధ్యాత్మిక శిస్యులు, భక్తులు, మండలంలోని అభిమానులు శోకసంద్రంలో మునిగారు. ఆయన మృతిపట్ల రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు, ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన దూమాల లింగయ్య వారం రోజుల క్రిందట మృతి చెందిరు. ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులను విలాసాగర్ భవన కార్మిక సంక్షేమ సంఘం తరపున వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుం బానికి 50 కేజీల బియ్యం వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దుమాల మల్లేశం,ఉపాధ్యక్షులు బొడ్డు శంకర్,గౌరవాధ్యక్షులు సుంకపాక దేవయ్య,గజ్జెల రాజు,సుంకపాక అనిల్,దోమకొండ కిరణ్, కల్లేపెల్లి సతీష్,సుంకపాక విక్రమ్ బాబు,గజ్జెల బాబు,దుమాల బాబు, సుంకపాక తిరుపతి,దొబ్బల యాదగిరి,దావ కనకయ్య పాల్గొన్నారు.

# ఘనంగా వంశీధర్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య. ఇల్లంతకుంట**



కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడు కలను కేక్ కట్ చేసి, బాణా సంచాలు పేల్చి,స్వీట్లు పంపిణీ చేసిఆదివారం ఘనంగా నిర్వహించగా, కే టి ఆర్ సేన మానకొండూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఓరుపుల రాములు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మొంగోని మనోహర్, శీలం శ్రీనివాస్, భరత్ రెడ్డి, మణిదీప్, సోషల్ మీడియా నరేంద్ర చారి, జాంగీర్ లను కలిసి వంశీధర్ రావుకు పూల బోకెను అందజేశారు. దాసరి రాజు యాదవ్, దాసరి ఐలేష్ యాదవ్, ఓరుపుల రాజు యాదవ్, సతీష్ తదితరులు వున్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సమావేశాన్ని ఆది వారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుగూరి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సగ్గు శేఖర్, ఉపాధ్యక్షులు దమ్ము రాము, ప్రధాన కార్యదర్శి గోస్కుల నరసయ్య, సెక్రటరీ జోగం శేఖర్, ప్రచార కార్యదర్శి సుగుణాకర్, క్యాషియర్గా రాజేష్లను నియమించుకున్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాలను తీర్మానించుకొని, ఆమోదం తెలుపుకున్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ధాన్యాన్ని చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం, సంకేపల్లి గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అన్నారు.సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం 20 సంవత్సరాల క్రితం దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తుచేశారు.కొనుగోలు



కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు, ఫ్యాక్స్, డీసీఎంఎస్ లకు అప్పజెప్పడం జరిగిందని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు.క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు సరిపడా టార్ఫలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు మేలు కలిగే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసామని, సాంకేతిక సమస్య వల్ల మాఫీ కానీ రైతుల ఖాతాల్లో జమ చేయడానికి వ్యవసాయ శాఖ,బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు.రైతులు 17 శాతం తేమ వచ్చాక ధాన్యం తూకం వేయడం జరుగుతుందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మిలో ఒకడిగా ఉంటూమీ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నామన్నారు.ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ముంపు గ్రామాల సమస్యల పై గతంలో 3000 పైగా దరఖాస్తు లను గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వం లో ఆ దరఖాస్తులను క్రోడీకరించి వాటికి త్వరలోనే శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో ఏమయినా ఇబ్బందులు ఉంటే మమ్మాలి సంప్రదించాలని తెలిపారు.

# నేరాలను రుజువు చేయడంలో సాక్షాధారాలు కీలకం

**-పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని నమోదు చేయాలి.**

**-పోలీస్ స్టేషన్ రైటర్లకు క్రైమ్ సీన్లో తీసుకోవాల్సిన చర్యల పై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం. - ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

నేరాలను రుజువు చేయడంలో సాక్షాధారాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. నేరం జరిగిన సంఘటన స్థలం నుంచి కీలక సాక్షాలను సేకరించినప్పుడే నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చని తెలిపారు. కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ దాఖలు ఏ విధంగా చెయ్యాలి, ఏ ఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి,పంచనామా ఎలా చేయాలి, అనే అంశాలపై జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రైటర్స్ కి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదు



స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి, ఫైనల్ చేసి కోర్టులలో నిందుతులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు.ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కృత్రిమంగా నేర స్థలాలను రూపొంది రైటర్స్ కి శిక్షణ అందించారు. హత్య ,ఆత్మహత్య,నీటిలో దూకి ఆత్మహత్య,విషము తాగి చనిపోవడం , కరెంటు షాక్ తో , పాము కాటుతో చనిపోయిన సంఘటనల పరిస్థితులను కృత్రిమంగా ఏర్పాటు చేసి నేరం జరిగిన స్థలాలలో సాక్షాధారాల సేకరణ పై అవగాహన కల్పించారు. శవ పంచనామా ఎలా చేయాలి,నేర స్థలంలో ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం పంపించాలి అనే అంశాలపై జిల్లా ఎస్పీ కృత్రిమంగా ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ లో రైటర్స్ ప్రత్యేక శిక్షణ ఇప్పించ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్బీ సి.ఐ శ్రీనివాస్, పిసిఆర్ సి.ఐ మధుకర్, డీసీఆర్బీ ఎస్.ఐ జ్యోతి, పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.

**- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం 13,14 వార్డుల్లో రూ. 67.58 లక్షల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపడుతున్న బీటీ, సీసీ రోడ్ల పనులు, సీసీ మురికి కాలువలు నిర్మాణ పనులను ఆదివారం స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నియోజర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రజలకు అభయమిచ్చారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో వడ్డీలు కడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ దే అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజాదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీ ఆర్ ఎస్ నేతలు జన్వాడ ఫాం హౌస్ రేవ్ పార్టీపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీ ఆర్ ఎస్ నేతలు జైలుకెళ్ళక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విధుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

**- రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి**

**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం ఈఓ కె వినోద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం సెలవు దినం సందర్భంగా రాజన్న ఆలయంకు భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో కళ్యాణకట్ట, ప్రసాదాల విక్రయ శాల, ముఖ్య ఆలయం, నిత్యకల్యాణ మండ పం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కల్యాణ కట్టలోని నాయి బ్రహ్మణలు భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. లడ్డు పులిహోర ప్రసాదాల తయారీలో శుచి శుభ్రత పాటించాలని, ప్రసాదాల నాణ్యతను విధిగా పరిశీలించాలని సంబంధిత ఉద్యోగులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇంచార్జిలకు సూచించారు. వారి వెంట ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ శ్రవణ్, డీఈ మహిపల్ రెడ్డి, పర్యవేక్షకులు తిరుపతిరావు ఉన్నారు.



# యువతలో సేవా భావం కలిగి ఉండడం అభినందనీయం

**- మానకొండూరు ఎమ్మెల్యే : డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్**

న్యూ జనరేషన్ పబ్లిక్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా మానకొండూర్ మండలంలో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బుద్దుల శ్రవణ్,తీసుకెళ్లారు. కాగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.యువత చేసే స్వచ్ఛంద కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తాను తోడుగా ఉంటూ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.యువత అన్ని రంగాలలో రాణించాలి సామాజిక సేవలో యువకులు ఉండడం చాలా అభినంద నీయమని అన్నారు . ఏవైనా సమస్యలు గానీ తన సహాయం అవసర మయిన విషయాలలో తన దృష్టికి తప్పక తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. మీ ఎంజీపీఎస్ఓ ఆధ్వర్యంలో మీరు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరానికి వస్తానని స్వయంగా తాను కూడా డాక్టర్ అవడం వలన వైద్య పరీక్షలలో పాల్గొంటానని ఆయన హామీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బుద్దుల శ్రవణ్, ఉపాధ్యాయులు రాం సాగర్, వనపర్తి ,న్యాయవాదులు వెంకటేష్ పటేల్, తెలంగాణ టీచర్స్ ఫోరం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగంపల్లి రమేష్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు మొగిలి తదితరులు పాల్గొన్నారు...

# బెటాలియన్ కానిస్టేబుల్ ల కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ బెటాలియన్ కానిస్టేబుల్ లు ఆదివారం కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ బెటాలియన్ లోని కానిస్టేబుల్స్ యొక్క ఆందోళనలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 35 మంది కానిస్టేబుల్ లను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా సిరిసిల్ల సర్దాపూర్ లోని 17వ బెటాలియన్ కు చెందిన దాదాపు 100 మంది కానిస్టేబుళ్లు ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని, సస్పెండ్ చేసిన 35 మంది కానిస్టేబుల్ లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సస్పెండ్ చేసిన కానిస్టేబుల్ విధుల్లోకి తీసుకోవాలని, లేదంటే తమను కూడా సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎటువంటి రాజకీయ కోణంలో చూడవద్దని కోరుతూ, పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి గాంధీ చౌక్ వరకు కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరసన ర్యాలీని చేశారు.

# గంగుల కమలాకర్ ను పరామర్శించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**

మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాతృమూర్తి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కరీంనగర్ పట్టణంలోని గంగుల నివాసంలో కమలాకర్ మాతృ మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు . అనంతరం కమ లాకర్ ను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కృష్ణారావు సోదరుడు జువ్వాడి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.



# రుద్రంగి గ్రామాన్ని అన్నిరంగల్లో అభివృద్ధి చేస్తాం

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ తో కలసి భూమి పూజ





**సూర్య రుద్రంగి**

రుద్రంగి గ్రామంతో పాటు వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలసి రుద్రంగి గ్రామంలోని సిసి రోడ్డు నిర్మాణానికి 40 లక్షలతో, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 7.50 లక్షలు, రెండవ స్మశాన వాటికకు 13.50 లక్షలు, రుద్రంగి నుండి దసరా నాయక్ తండాకు వెళ్లే రహదారి సీసీ రోడ్డు నిర్మాణనికి 28 లక్షలు మంజూరు కాగా వాటికి భూమి పూజ నిర్వహించారు. కాసేపు కస్తూర్బా గాంధీ పాఠశాలలోని విద్యార్థినీలతో ప్రభుత్వ విప్ కాసేపు ముచ్చటించి విద్యార్థినిలకు సరియైన వసతులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడతూ నియోజకవర్గంలోని వేములవాడ తర్వాత అతిపెద్ద గ్రామం రుద్రంగిని దీనిని పరిస్థితుల కరుణంగా నిధులు తీసుకువచ్చి పార్టీలకతీతంగా అభివృద్ధిని పతంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. రుద్రంగి బిడ్డగా గ్రామాన్ని ఎవరికి ఏ అవసరం ఉన్నా ముందుండి వారికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో విద్య పరంగా, వైద్యం పరంగా, సాగు నీరు, తాగునీరు రంగాల్లో ముందు వరుసలో ఉండడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇటీవలే రుద్రం లోని కస్తూర్బా పాఠశాలలో బోరు, మోటర్ మంజూరు చేయడం జరిగిందని, దసరా ముందు సెంట్రల్ లైటింగ్ లో హైమాస్ లైట్లు మరమ్మత్తులకు 16 లక్షలు నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయడం జరిగింద న్నారు. 62 లక్షలతో రామకృష్ణపూర్ పల్లె వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమాన్ చౌరస్తా మీదుగా ఇందిరా చౌక్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కతో మాట్లాడి కోటి 50 లక్షలు నిధులను తేవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలల్లోనే రుద్రంగి అనేక పనులకునిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్యను, గంధం మనోజ్ తోపాటు తీగల శ్యాం రావు తల్లి ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, పి ఆర్ ఈఈ భూమేష్, డిఈ పవన్ కుమారి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంపీడీవో నటరాజన్, ఎస్సై అశోక్, ఏఈ మనోహర్, కార్యదర్శి రాందాస్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్, నాయకులు బైరి గంగ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కొమిరె శంకర్, కేశిరెడ్డి నర్సారెడ్డి, సూర యాదయ్య, గుగ్గిళ్ళ వెంకటేశం, దెయ్యాల శ్రీనివాస్, పల్లి గంగాధర్, అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, పోగుల మహేష్, పూదరి మహిపాల్, దుబ్బాక గంగాధర్, అంబటి శ్రీకాంత్, శివరాత్రి రత్నం, ధ్యావాల దిలీప్, సన్నీ తోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**సూర్య, ఇల్లంతకుంట**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన సమ యంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వాన్ని ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొరింది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామిల్లో భాగంగా ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల ఇంటి స్థలము,పెన్షన్ వెంటనే అమలు చేయాలని, రానున్న శాసన సభ సమావేశంలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి,ఉద్యమకారులను ఆదుకో వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ చేసిన పోరాటం మరువలేనిదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలన్నారు. మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బట్టి చంద్రమౌళి, ఆవారు బాలయ్య, గజ్జల రాజశేఖర్, నారాయణ, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, కనుక రెడ్డి,బాలయ్య, ఎర్రోజు ప్రభాకరాచారి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి

**- ఆతికం రాజశేఖర్ గౌడ్, సామాజిక సేవకులు**

**సూర్య బోయినపల్లి**



కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టబద్రులు తమ పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని సామాజిక సేవకులు,ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ సూచించారు.2021 నవంబర్ వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి వారు ఎమ్మెల్సీ ఓటు వేయుటకు అర్హులని అందుకుగాను ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 6 కనుక ఈలోగా తమ ఫామ్ 18 ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ఉండాలని కోరారు. అందుకుగాను డిగ్రీ సర్టిఫికెట్ ఓటర్ కార్డ్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డు ఎంటర్ చేసుకొని దాని యొక్క జిరాక్స్ కాపీని స్థానిక ఎమ్మార్వో,ఆర్డిఓ ఆ కార్యాలయంలో అందచేయాలని సూచిం చారు. తద్వారా ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల వాణిని వినిపించ డానికి సరియైన వ్యక్తిని ఎన్నుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు
## గాలిపల్లి హై స్కూల్ విద్యార్థి ఎంపిక

**సూర్య,ఇల్లంతకుంట**



రాష్ట్ర స్థాయిలో నిత్వహించే వాలీబాల్ పోటీలకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లి లో 9 వ, తరగతి చదువుతున్న అంకిళ్ల రుచిత్ రెడ్డి ఏస్ జి ఎఫ్ అండర్ 17 విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు ఈ నెల 28 నుండి 30 వరకు గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగనున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఇద్యర్థి రుచిత రెడ్డిని పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి పట్టు పద్మ శ్రీనివాస్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలి

**- వేతనాలు పెంచాలని నేడు ధర్నా**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మల్టీపర్పస్ విధానం రద్దు చేసి వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా అన్నారు. సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపచేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని నేడు మండల కార్యాలయం ముందు ధర్నా,జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. డిమాండ్ల సాధనకై రాష్ట్రంలో 34 రోజుల సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మె టెంట్ల వద్దకు వచ్చి పంచాయితీ కార్మికుల పోరాటానికి అండగా నిలిచిందని,కానీ అధికారం వచ్చాక కార్మికుల సమస్యలు పట్టనట్టు వ్యవహరించటం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి తిరుపతి, జంగవెల్లి నరేష్, అశోక్, ముస్థాప కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సుగూరి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సగ్గ శేఖర్, ఉపాధ్యక్షులు దమ్ము రాము, ప్రధాన కార్యదర్శి గోస్కుల నరసయ్య, సెక్రటరీ జోగం శేఖర్, ప్రచార కార్యదర్శి సుగుణాకర్, క్యాషియర్‌గా రాజేష్‌లను నియమించుకు న్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాలను తీర్మానించుకొని, ఆమోదం తెలుపుకున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన వుండాలి

**- ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండేందుకే గ్రామాల్లో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు మండలం లోని గొల్లపల్లి గ్రామంలో మీ కోసం ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, గంజాయి మీద యువతకు అవగాహన, ట్రాఫిక్ నియమ నిబంధనలు,100 డయల్ మీద అవగాహన, మూఢ నమ్మకాలుపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో గ్రామస్థులు, పోలీస్ కానిస్టేబుళ్ళు ఇరువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని జర్నలిస్టులు దప్పుల కరుణాకర్, నరేష్ ల తల్లి దేవవ్వ ఇటీవలే గుండె సంబంధిత వ్యాధితో మరణించింది. కాగా ఆదివారం వేములవాడ, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, నాయకులు గొట్టే రుక్మిణి పెంతల శ్రీనివాస్, మానుక సత్యం, మల్యాల మనోజ్ దర్రా రవి, బండ సత్తయ్య, అజీమ్ పాషా, కర్ల రాజేశం తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కి ముస్లిం కమిటీ సభ్యులు సన్మానం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఇటీవల నూతనంగా నియామకమైన మార్కెట్ బొప్పాపూర్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్, పాలకవర్గానికి ఎల్లారెడ్డి పేట ముస్లిం మండల కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ముస్లిం కమిటీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన గౌస్ భాయ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌస్ భాయ్ భార్య షేక్ సబేరా బేగంకి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక కావడం గర్వ కారణమని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం సరిపోవడం లేదని ఖబరస్థాన్ కోసం 3 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ నాయకులను కోరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు దొమ్మటి నర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు సద్ది లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల కోరిక మేరకు 3 ఎకరాల ఖబరస్తాన్ స్థలాన్ని అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, మండల మైనార్టీ కో ఆప్షన్ మాజీ సభ్యులు హసన్ బాయి, మాజీ ఎంపీటీసీ ఎండి లతీఫ్, ముస్లిం మైనార్టీ మండల యూత్ అధ్యక్షులు షరీఫ్, ఆర్ఎంపి వైద్యులు హైమద్, షాదుల్ మజీద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్, మహమ్మద్ ఇర్ఫాన్ ఉపాధ్యక్షులు బాబా, అబ్దుల్, రజాక్, లాల్ మొహమ్మద్, గౌస్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం, పచ్చదనం, డ్రగ్స్ నివారణ పై కళా ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో కళ ప్రదర్శన ఇచ్చారు.ఈ సందర్భంగా డ్రగ్స్, తంబాకు మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామస్థులు అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయంలో ఈ నెల 31వ తేదీ గురువారము నుండి డిసెంబర్ 1వరకు నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. 31వ తేదీ నరకచతుర్దశి రోజున ఉదయాత్పూర్వం గం. 3. 30 ని.ల నుండి గం. 3. 40ల వరకు మంగళవాయిద్యములు గం. 3. 40 ని.లనుండి గం. 4. 20 ని.ల వరకు సుప్రభాత సేవ గం. 4. 20 ని.ల నుండి గం. 4. 30నిల వరకు సుప్రభాత హారతి గం. 4. 30ని.ల నుండి గం. 4. 40 ని ల వరకు నరకచతుర్దశి, దీపావళి పండుగ మంగళహారతి పిమ్మట అభ్యంగనము జరుగును. అనంతరము గం. 4. 40నీల నుండి గం. 5. 00నిల వరకు ఆలయ శుద్ధి గం. 5. 00 నుండి స్వామివారికి ప్రాతఃకాల పూజ జరుగునని, సాయంత్రం గం. 4. 00 ని లకు నరకాసురవధ పురాణకాలక్షేపము తదుపరి సాయంత్రం గం. 6. 30 ని.లనుండి శ్రీస్వామివారి కళ్యాణమండపంలో ధనలక్ష్మీపూజ అనంతరము పెద్దసేవ ఊరేగింపు జరుగునని, శ్రీస్వామివారి



నిత్యకళ్యాణం నిర్వహింపబడదని పేర్కొన్నారు. 02-11-2024 శనివారం నుండి తేది:01-12-2024 ఆదివారం వరకు కార్తీక మాసము యందు ప్రతి సోమవారము స్వామివారికి, అనుబంద పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, లింగార్చ నిర్వహించబడునని అన్నారు. తేది:13-11-2024 బుధవారం కార్తీక శుద్ధ ద్వాదశి రోజున ఉదయం 6. 30. గం. ని లకు శ్రీరుక్మిణి. విఠలేశ్వరస్వామివారికి పంచోపనిషద్వారా అభిషేకము, సాయంత్రము గం..6 350ల నుండి శ్రీకృష్ణతులసీ కళ్యాణము నిర్వహించబడునని,తేది: 14-11-2024 గురువారము కార్తీకశుద్ధ త్రయోదశి ఉపరి చతుర్దశి రోజున వైకుంఠ చతుర్దశి సందర్భముగా శ్రీ అనంతపద్మనాభ స్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము జరుగునని తెలిపారు. ఉదయంగం. 10. 00ల నుండి ప్రధాన, పరివార శివాలయములలో అన్నపూజలు జరుగునని, సాయంత్రము 6. 00 ల నుండి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి అభిషేకము అనంతరము శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి మహాపుజ, పొన్నచెట్టుసేవ ఊరేగింపు జరుగునని అన్నారు. తేది:15-11-2024 శుక్రవారము కార్తీక పౌర్ణమి రోజున ప్రదోషకాల పూజ అనంతరము రాత్రి. గం. 7. 30 లకు జ్వాలా తోరణము పూజ నిర్వహంచబడునని, తదుపరి రాత్రి నిశీపూజ అనంతరము రాత్రి గం. 10. 15నిల నుండి శ్రీరాజరాజేశ్వరస్వామి వారికి మహాపుజ జరుగును. పిమ్మట తీర్థ ప్రసాద వితరణ జరుగునన్నారు. తేది:02-11-2024 శనివారం నుండి తేది:01-12-2024 ఆదివారం వరకు నెల రోజులపాటు ఉదయంగం. 7. 00లకు శ్రీస్వామి వారికళ్యాణ మండపములో కార్తీకపురాణ ప్రవచనము నిర్వహించబడునని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

## - బీజేపీ రాష్ట్ర నాయకుడు నేరెళ్ళ ఆంజనేయులు

**సూర్య, ఇల్లందకుంట**

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి,బీజేపీ రాష్ట్ర నాయకుడు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు సమీక్షలో బాగంగా ఆదివారం వారు ఇల్లంధకుంట మండల కేంద్రానికి ముఖ్యఅతిథిగా వచ్చి మండలంలోని 29 బూత్ లల్లో జరిగిన సభ్యత్వ నమోదు గురించి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రతి బూత్ లో 200 పై చిలుకు బిజెపి సభ్యత్వాలు చేయడం పట్ల ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తల సమిష్టి కృషి కారణంగా మండలంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు జరిగిందని అన్నారు. సభ్యత్వ నమోదు చివరి రోజు వరకు కార్యకర్తలు ఇలాగే సమిష్టిగా పనిచేసి ప్రతి బూతులో 300 సభ్యత్వాలు పూర్తి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 6



గ్యారెంటీ ల పేరు చెప్పి 420 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మర్చిపోయి మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంలో నేటి వరకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కాలేదని, రైతుబంధు పూర్తిగా బంద్ అయిందని, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయల పూసే లేదని, అనేక రకాల హామీలు హామీలు గానే మిగిలాయని మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వంపై ఆక్రోసించారు. రోజు రోజుకు రాష్ట్ర ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకత నుండి తప్పించుకోవడం కోసం, ప్రజల దృష్టిని మరలించడం కోసం హైడ్రా, మూసి అని కొత్త నాటకాలకు తెరతీసాడని మాజీ మంత్రి దుయ్యబట్టారు . రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత పాలన నడుస్తుందని త్వరలోనే దానికి చరమగీతం పాడడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి తెలిపారు. అనంతరం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. అతి పురాతనమైన, పవిత్రమైన, విశిష్టత కలిగిన శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, గురుకుంట్ల సాంబయ్య, ఎండీ షఫీ ఖాన్, కొత్త శ్రీనివాస్, తడిగొప్పుల రమేష్, ఉప్పు దుర్గయ్య, నల్లగొండ వినయ్, కమ్మగోని అజయ్, గురుకుంట్ల దుర్గయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో యువజన కమీషన్‌ను ఏర్పాటు చేయాలి

## - మత రాజకీయాలకు ప్రాధాన్యతనిస్తున్న మోడీ - సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువజన కమీషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడ జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. వర్క్ షాప్ సందర్భంగా యువజన సంఘ జెండాను మాజీ ఏఐవైఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్ ఎగురవేశారు, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారుల విప్లవ గేయాలు పోరాట స్ఫూర్తి ని నిలిపాయి. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా దేశ ఆర్థిక స్థితిగతులు ఇప్పటికీ మారలేదని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సైతం హరించేలా



కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. అందుకే దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మత రాజకీయాలకు ప్రాధాన్యత పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా దేశ గతి, ప్రగతి సాధ్యం కాదని వారు ఉద్ఘటించారు. మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు చొప్పున గత పది సంవత్సరాల కాలంలో 20కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నేటికీ కనీసం 20 లక్షల ఉద్యోగాలు సైతం ఇవ్వలేదని, మోడీ మాటలు కేవలం నీటి మూటలేనని అన్నారు. దేశంలోని సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలు ప్రధానంగా యువతపై ఉందని గుర్తు చేశారు. ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయ, శాస్త్రీయ ఆచరణకు వర్క్ షాప్ లు దోహదపడుతుందని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మానస్ కుమార్, మార్కపురి సూర్య, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, కునుకుంట్ల శంకర్, యుగంధర్, బిజ్జ శ్రీనివాసులు, రామకృష్ణ, పేరబోయిన మహేందర్, కొండల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లంకి మహేష్, మహేందర్, చిలుకరాజు శ్రీను, సీపీఐ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నేతలు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజు, ప్రజా నాట్యమండలి కళాకారులు కె.లక్ష్మీ నారాయణ, ఇనుముల రాజమౌళి, ఎర్రల లెనిన్, ఇజ్జ రాజయ్య, ఆసాల రమ లతో పాటు 26జిల్లాల నుండి యువజన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐటిఐ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వాకర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ అన్నాడి వెంకట్ రెడ్డి సభ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఇంటర్నేషనల్ గవర్నర్లు ఎల్లా గౌడ్ భారతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ సుధాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీష్ గౌడ్లు విచ్చేశారు. నూతన అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు గుంటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి చింతపండు రాజమల్లు, సంయుక్త కార్యదర్శి అలుగువెల్లి కృష్ణారెడ్డి, కోశాధికారి దిటీ సతీష్, సలహాదారులు చింతపండు కొమురయ్య, కొమ్ము సుధాకర్, సంది సంపత్ రెడ్డి, వైద దశరథం కార్యవర్గ సభ్యులుగా ధరణి సతీష్, గోపు శ్రీనివాస్, ఏలువాక రమేష్, వేముల రాజమౌళి, గండు వెంకన్న, బండారి వెంకన్న, ఉనుకొండ సునీల్, వైద్యుల వెంకట రమణ, రాచూరి శ్రీకాంత్, ఎడవల్లి చంద్రారెడ్డి, వేముల నరేందర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాకర్‌ల పట్టివేత

**సూర్య మంథని**

మంథని మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మంథని ఎస్ఐ తెలిపారు. మండలంలోని విలోచవరం గ్రామం గోదావరి నది నుంచి ట్రాక్టరులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న కొరవేణి



శ్యాంసుందర్ మరియు చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు రాజబాబు మానేరు నుండి ఇసుకను తన ట్రాక్టర్ తో అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రాగా మంథని పోలీసులు వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మంథని మండలంలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఎస్సై డి. రమేష్ హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించండి

**సూర్య ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం నాడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం



గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్ళివచ్చామని లాఠీ దెబ్బలుకూడా తిన్నామని అయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మర్చిపోయిందని వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమకారులకు, ఉద్యమకళాకారులకు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఫోరం ప్రధానకార్యదర్శి హన్మాన్ సింగ్, ఉద్యమకారులు పాకాల రాజయ్య, మూల మల్లేశం, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్, చొప్పదండి సతీష్ పాల్గొన్నారు.

# దగ్గుబాటి యువత అధ్యక్షునికి చేయూత

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

తెలంగాణ దగ్గుబాటి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మీయ సోదరులు కి శే శ్రీ బూడిద రాజేష్ కాలం చేయడం జరిగింది ఆ కుటుంబానికి అండగా



ఉండాలనే ఉద్దేశ్యం తో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ హెల్పింగ్ హాండ్స్ టీమ్ దగ్గుబాటి అభిమాన సోదరులందరు కలిసి 100000 లక్ష రూపాయలను చిన్నారి లాస్య శ్రీ పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది తెలంగాణ దగ్గుబాటి యువత రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పురుషోత్తం, రాష్ట్ర అధ్యక్షులు సోమ సుందర్, మొదటగా రాజేష్ చిత్ర పటం వద్ద పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో ఆపిల్ బాలు, కోఠి, రఫిక్, వీరస్వామి, రాజేందర్ అలాగే వివిధ జిల్లాల నుండి వచ్చిన అభిమాన సోదరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు సేవ చేయడానికే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా

## - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి,అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ

## - నేడు రాజీనామా లేఖను సమర్పిస్తున్నట్టు వెల్లడి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే ఉమ్మడి మెదక్-నిజాంబాద్-అదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి తన 19 సంవత్సరాల సర్వీసును వదులుకోవడానికి సిద్ధపడ్డానని ప్రసన్న హరికృష్ణ తెలిపారు. కరీంనగర్ లోని తన క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి దఫా పర్యటన పూర్తి చేసుకున్నానని ఈ క్రమంలో ఎంతోమంది విద్యావేత్తలను, మేధావులను, పట్టభద్రులను, నిరుద్యోగులను, ఉద్యోగులను వివిధ సంఘాల నేతలను



కలిశానని ఇకనుంచి పూర్తిస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి గాను తన ఉద్యోగానికి ఈ రోజు గజ్వేల్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కి తన రాజీనామా లేఖను సమర్పిస్తున్నట్టు ప్రసన్న హరికృష్ణ తెలిపారు. రాజీనామా అనంతరం సిద్దిపేట దగ్గరలోని రేణిగుంట టోల్గేట్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి వాహన ర్యాలీ ద్వారా మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు కరీంనగర్ నగరంలోని పద్మనాయక కళ్యాణ మండపానికి చేరుకోనున్నారు. మధ్యహ్నం 12 గంటల 30 నిమిషాలకు వివిధ సంఘాల నేతలు, పట్టభద్రులు, విద్యావేత్తలతో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టబద్రులు,విద్యావంతులు ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసి తన ఆలోచనలు పంచుకొని ఒక మంచి మార్పుకు నాంది కావాలని కోరారు.

# మెడకు ఉరితాళ్లతో మాజీ సర్పంచ్‌ల నిరసన దీక్ష

## - సంఘీభావం ప్రకటించిన బిజెపి నేత చిన్నమనేని వికాస్ రావు, వేములవాడ బార్ అసోసియేషన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మెడలకు ఉరితాలు బిగించుకొని మాజీ సర్పంచులు నిరసన దీక్షను చేపట్టారు. చేసిన అభివృద్ధి పనుల బిల్లును చెల్లించాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాజీ సర్పంచులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలో ఆదివారం మాజీ సర్పంచులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. మెడలకు నల్లటి ఉరితాళ్లు వేసుకొని తమ బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. పదవిలో ఉన్న కాలంలో తమ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల తాలూకు బిల్లులు వెంటనే చెల్లించాలంటూ గత పది రోజులుగా మాజీ సర్పంచులు నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం నాటి దీక్ష శిబిరంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామం బాగుండాలనే ఉద్దేశంతో సొంత డబ్బులను ఖర్చుపెట్టి గ్రామాలలో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు



రాకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డుపై పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులుగా తమ పదవీకాలం పూర్తయినా, చేసిన అభివృద్ధి పనుల నిధులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఆస్తులు అమ్ముకున్న అప్పులు కట్టే పరిస్థితిలో లేమని వెంటనే ప్రభుత్వం స్పందించి తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాల బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

**- సర్పంచుల దీక్షకు సంఘీభావం తెలిపిన బిజెపి నేత చిన్నమనేని వికాస్ రావు**

మాజీ సర్పంచుల నిరసన దీక్షకు బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాసరావు సంఘీభావం తెలిపారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచుల నిరసన దీక్ష శిబిరానికి చేరుకొని సర్పంచ్ల దీక్షకు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ల న్యాయమైన డిమాండ్ అయిన పెండింగ్ బిల్లులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు చేసే ఉద్యమానికి తమ పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. మరోవైపు వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు మాజీ సర్పంచుల దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించే విషయంలో ఉద్యమానికి మద్దతు ఉంటదని అన్నారు.న్యాయ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే వాటికి కూడా న్యాయవాదుల పక్షాన మా మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి, కోశాధికారి వన్నమనేని వంశీకృష్ణ రావు, కార్యదర్శిలు, గున్నాల లక్ష్మణ్, చల్ల నారాయణ,తాడేపు ఎల్లం, కోల నరసయ్య, పడిగల రవీందర్, సిరికొండ శ్రీనివాస్, తదితర జిల్లా సర్పంచులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన న్యాయబద్ధమైన హామీలను వెంటనే అమలుచేయాలని ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల లో ఆదివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినప్పటికి ఇంతవరకు ఉద్యమకారుల సంక్షేమం కోసం కార్యాచరణ చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మేము అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లలో ఉద్యమకారులకు ఒక కాలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, బస్ పాస్ సౌకర్యంతో పాటు 250 గజాల నివాస స్థలం కేటాయించాలనే ప్రధాన డిమాండ్లు నెరవేర్చే దిశగా కార్యాచరణ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగెల రవిందర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ నక్క గంగాధర్, ఉద్యమ నాయకులు చింతల గంగాధర్, జగిత్యాల మండల అధ్యక్షులు లైసెట్టి కిషన్, మల్యాల మండల కార్యదర్శి జుట్టు శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ రావు, జిల్లా కోశాధికారి పల్లపు చిన్నారెడ్డి, రాయికల్ మండలం అధ్యక్షులు కోల రాజు, సారంగాపూర్ మండలం అధ్యక్షులు ఉరుమండ్ల రాజేందర్ రెడ్డి, భీర్పూర్ అధ్యక్షులు జక్కుల చంద్రయ్య యాదవ్, మల్యాల అధ్యక్షులు జవ్వాజి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

### వరద కాలువలో ఈతకు వెళ్లి వైద్యుడు గల్లంతు

**సూర్య మెట్‌పల్లి**





ఈత కోసం వరద కాలువలో వైద్యుడు గల్లంతైన సంఘటన మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, తోటి వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా.ధర్మసాగర్ మండలంకు చెందిన ఉదయ్ కిరణ్ పట్టణంలోని యశోద హాస్పిటల్ లో వైద్యుడిగా పని చేస్తున్నాడు. ఆది వారం కావడంతో పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో పని చేస్తున్న వైద్యు డు అశోక్ రెడ్డి, ఓ హాస్పిటల్ యజమాని ఆత్మకూరి రాజు, వైద్యుడు అశోక్ రెడ్డి బంధువు లింగాల లిఖిత్ రెడ్డి, రాయికల్ మండల కేంద్రంలో యశోద హాస్పిటల్ లో పని చేస్తున్న మరో వైద్యుడు ప్రశాంత్ కుమార్‌లు కలసి మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి వెళ్లి ఈత కల్లు త్రాగి తిరిగి వస్తున్న సమయంలో విట్టంపేట వద్ద వరద కాలువలో సరదాగా ఈత కొడ దామని వైద్యులు ఉదయ కిరణ్, ప్రశాంత్ కుమార్‌లు వరద కాలువలో దిగి ఇక్కడి ఒడ్డు నుండి అక్కడి ఒడ్డుకు చేరుకుందామని పోటీ పడి ఈత కొట్టుచుండగా వరద ప్రవాహం పెరగడంతో ప్రశాంత్ కుమార్ చాకచక్యంగా అవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. ఉదయ్ కిరణ్ వరద ప్రవాహంలో గల్లంతు అయ్యాడు. ప్రశాంత్ అవతలి ఒడ్డు నుండి వేరే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నుండి వచ్చి ఉదయ్ కిరణ్ కాలువలో గల్లంతు అయ్యాడని మిగతా వారికి తెలపగా వారు పోలీస్‌లకు సమాచారం అందించడంతో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి లు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకొని ఉదయ్ కిరణ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### ఘనంగా మధుసూదన్ గౌడ్ వర్ధంతి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడు దివంగత పూదరి మధుసూదన్ గౌడ్ వర్ధంతి వేడుకలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ బి.కామ్ చదువుతూ,జాతీయవాద భావజాలంతో ప్రేరేపితుడై మెట్‌పల్లి, ఆర్మూర్ కళాశాలలోని విద్యార్థులను జాతీయవాదంపై ఆకర్షింపజేస్తూ అత్యంత చురుకైన కార్యకర్తగా పెరుపొంది.విద్యార్థులను జాతీయ వాదం వైపు మళ్లిస్తున్న సమయంలో పీపుల్స్ వార్ నక్సల్స్ చేతిలో హతమయ్యాడని ఆయనను స్మరించుకోవడం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రతి కార్యకర్త అదృష్టమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు, ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మడవేణి సునీల్, మెట్‌పల్లి నగర కార్యదర్శి మంగళపల్లిమారుతి, సంయుక్త కార్యదర్శి అకుల్, ఎస్ డి ఎఫ్ కన్వీనర్ బండి అరుణ్ ఉపాధ్యక్షులు సాధుల పుతిన్, లోకేష్. ఖేల్ కన్వీనర్ చరణ్, డిగ్రీ కళాశాలల ఇన్చార్జ్ ప్రభు రాజు నికేష్. మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో 10 పెట్రోల్, డీజిల్ బంక్‌లు ఏర్పాటుకు సన్నాహాలు

**- స్థలం లీజుకు ఇవ్వనున్న యజమాన్యం**

**- నవంబర్ 18 వ తేదీ వరకు టెండర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పలు డివిజన్ లలో పెట్రోల్,డీజిల్ బంకులు, అవుట్ లేట్లకు స్థలం ళీజ్ కు ఇవ్వడానికి టెండర్లు యజమాన్యం ఆహ్వానించింది. సింగరేణి యజమాన్యం అన్ని ఏరియాలలో స్థలమును గుర్తించింది. మందమర్రి ఏరియాలో మంచిర్యాల్- మందమర్రి ఎన్ హెచ్-363 నేషనల్ హైవే రోడ్డు పక్కన రెండు బంక్ లు, ఆర్జీ-1డివిజన్ గోదావరిఖనిలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఒకటి, ఆర్జీ-2 డివిజన్ లోని గోదావరిఖని-పోతన కాలనీ మధ్య ఒక్కటి, రెడ్డి కాలనీ సెంటినరీ కాలనీ మధ్య ఒక్కటీ, షిర్కే క్వార్టర్స్ దగ్గర ఒక్క బంక్ ను నిర్మించడానికి స్థలము ఇవ్వనున్నారు. సెంటినరీ కాలనీలోని పెద్దపల్లి- మంథని ప్రధాన రహదారిలో సీటూ క్వార్టర్స్ వద్ద ఒక్కటి, భూపాలపల్లి డివిజన్ లో కేటీకే ఓసీపీ-2 దగ్గరలోని సీటూ-ఎంసీ టైప్ క్వార్టర్ల ప్రాంతంలో, మణుగూరులోని పైలట్ కాలనీలో, కొత్తగూడెంలో సంత ఏరియాలో బంకులు, ఔట్ లేట్లు నిర్మించేందుకు స్థలము గుర్తించారు. సుమారు 1076 స్క్వేయర్ యార్డ్స్ భూమిని పెట్రోలియం సంస్థలకు, సుమారు 20 నుండి 30 సంవత్సరాల వరకు లీజుకు ఇస్తారు. ఈ టెండర్లు వేయడానికి రూ.23 లక్షల ధరావత్ చెల్లించి అర్హులైన కంపెనీలకు టెండర్లలో పాల్గొనవచ్చు. నవంబర్ 18వ తేదీన టెండర్లకు ఆఖరి తేదీగా యజమాన్యం ఖరారు చేసింది.

### ఉపాధ్యక్షుడుగా వేణుగోపాల్ నియామకం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ గ్రామానికి చెందిన అక్కినపెల్లి వేణుగోపాల్ ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆదివారం నియామక పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంప శ్రీనివాస్, శ్రీకాంత్, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మపురి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరగాయల సంతోష్, సారంగాపూర్ అధ్యక్షుడు రాజన్న, మాజి అధ్యక్షుడు పాత రమేష్, బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్, రాజయ్య, రాము, మండల ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

## - మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు

సూర్య, వీణవంక

బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని మాజీ మంత్రి ఆంజనేయులు అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించి సభ్యత్వ నమోదును సమీక్షించారు. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో మాజీ మంత్రి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగిందని మాజీ మంత్రి ఆంజనేయులు కొనియాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా తెలంగాణలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు బిజెపికి మద్దిస్తున్నారని, దానికి నిదర్శనమే బిజెపి సభ్యత్వ నమోదుకు వస్తున్న స్పందన అని వారు తెలియజేశారు. బిజెపి సభ్యత నమోదు చివరి దశకు చేరుకుందని, కావున బిజెపి కార్యకర్తలు



ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేపించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి చెన్న మాధవుని నరసింహారాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, బిజెపి సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవి, బూత్ అధ్యక్షులు బుర్ర సదానందం, బొంగోని అజయ్, గూడెపు శివ, బోదాసు రాజయ్య, రవి, శంకర్, నవీన్, హరీష్, గోపి, మనీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మోక్షగుండం విశ్వేశ్వరయ్య విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

సూర్య, సెంటినరీ కాలనీ

ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని అతని వలే పేరు ప్రఖ్యాతలు సాధించాలని జెఎన్ టియుహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. మంథని జెఎన్టియు హెచ్ యూనివర్సిటీ మంథని కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఫ్రెషర్స్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా కె. వెంకటేశ్వర్ రావు, విశిష్ట అతిథిగా సింగరేణి సంస్థఆర్జి3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు హాజరై ప్రసంగించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ మంథని కళాశాల ప్రాంగణం చాలా ప్రశాంతంగా ఉందని, మౌలిక వనతులు సైతం చక్కగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఇంజనీర్లుగా తయారు కావాలన్నారు. విదేశాల్లో పోలిస్తే భారతదేశంలో చక్కటి సాంప్రదాయ విద్యావకాశాలు ఉన్నాయన్నారు. ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకునే వాతావరణం ఉందన్నారు. అధ్యాపకులు చెప్పే బోధనలను చక్కగా స్వీకరించి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. జీఎం సుధాకరరావ్ మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ప్రాక్టికల్ విషయ పరిజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. మంథని కళాశాలకు సింగరేణి సహకారం భవిష్యత్తులోను ఉంటుందన్నారు. అతి థులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, రిజిస్ట్రార్ పిఏ భాస్కర్, కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం జెఏసి ఉపాధ్యక్షునిగా పెండ్యాల రామకృష్ణారెడ్డి నియామకం

సూర్య, తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామానికి చెందిన పెండ్యాల రామకృష్ణారెడ్డి తిమ్మాపూర్ రెడ్డి జెఏసి ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. తిమ్మాపూర్ మండల రెడ్డి సంగం జెఏసి కమిటీని ఆదివారం నియమించగా మహాత్మా నగర్ గ్రామానికి చెందిన పెండ్యాల రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షునిగా ఎన్నికకాగా మండల అధ్యక్షులుగా చెన్నాడి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి,ఎల్లాల సదానంద రెడ్డి రెడ్డి,గౌరవ అధ్యక్షులు గా బద్దం వెంకట్ రెడ్డి , మహిళా అధ్యక్షు రాలుగా ఎల్లాల స్వరూప రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమా వేశంలో ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి జిల్లా అధ్యక్షులు జున్నుతుల రాజారెడ్డి ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏనుగు చుక్కారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం జగన్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ దాతలని సన్మానించిన ఎమ్మెల్యే

సూర్య, గంగాధర

గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన చిప్ప కళావతి, సత్యనారాయణల అక్క అయినా కీర్తిశేషులు చిప్ప భూదేవి జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ను గ్రామపంచాయతీకి విరాళంగా ఇవ్వడం జరిగింది. బాడీ ఫ్రీజర్ ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము దాతలను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్, ఫ్యాక్స్ చైర్మన్ మండల అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు

సూర్య, కరీంనగర్ టౌన్

లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో లయన్ మాచర్ల కిషోర్ గౌడ్ చైతన్య లతల యొక్క కుమారుడు అద్వైత్ భార్గవ్ ఐదవ పుట్టినరోజు సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ వద్ద గల బధిరుల (మూగ–చెవిటి) పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, 135 మంది విద్యార్థులకు పండ్లు, కేక్, బిస్కెట్స్, చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ నసువాల గిరిధర్ రావు, కోశాధికారి లయన్ డా. కుంభోజు రమేష్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, లయన్ బిరుదుల ప్రవీణ్, లయన్ కుంభోజు సమత, తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పి ఇ టి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

సూర్య - మానకొండూర్

కలిసి చదువుకున్న స్నేహితుడు ముంజంపల్లి గ్రామానికి కుక్క రాజయ్య అకాల మరణం చెందడం తో వారి కుటుంబం కష్టాల్లో ఉన్నారని తెలుసుకున్న మరికొందరు స్నేహితులు వారికి ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. ఆదివారం మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో 1985–86 సంవత్సరం పదవ తరగతి చెందిన పూర్వ విద్యార్థులు కలిసి మరణించిన మిత్రుడి కుటుంబానికి 14,600/- రూ.ను వారి చేతుల మీదుగా స్నేహితుడి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొంద్ర శంకర్.పూసాల వేణు,మామిడి మహేందర్, శ్రీధర్,వెంకటస్వామి,మల్లయ్య చంద్రమౌళి, రాజిరెడ్డి, భాషబోయిన అంజయ్య,ఓదేలు, తిరుపతి, తదితరులు ఉన్నారు..

## క్యాన్సర్ పై అవగాహన, స్క్రీనింగ్ క్యాంప్

సూర్య, కరీంనగర్ టౌన్

లయన్స్ కాళేశ్వరీ కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో కొండా సత్యాలక్ష్మి గార్డెన్ లో క్యాన్సర్ పై అవగాహన, స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ యాంకాలజీ డాక్టర్స్ డా.అర్చన రెడ్డి, డా .అమర్ నాథ్ రెడ్డి క్యాన్సర్ లక్షణాలు,స్టేజెస్ చికిత్స..ఎలా అని వివరించారు .ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా పరీక్షలు చేపించుకోవాలని ఆహారపు అలవాట్లు..జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని చాలా చక్కగా వివరించారు.పాల్గొన్న సభ్యులకు స్క్రీనింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాళేశ్వర్రీ ప్రెసిడెంట్ కంది జ్యోతి, సెక్రటరీ భారతి,క్లబ్ సభ్యులు కొండ రాధిక,గాయత్రి,మునిపల్లి ఫణిత,పద్మజ, రాణి, మహిళలు పాల్గొన్నారు.



# ఢిల్లీ విద్యా విదానం రాష్ట్రంలో అమలు చేయాలి

## -బొక్కనపెల్లి నాగరాజ్

సూర్య, మెట్‌పల్లి:-

తెలంగాణ రాష్ట్రంలో దేశ రాజధాని ఢిల్లీ తరహా విద్యావ్యవస్థను ఏర్పాటు చేయాలని.సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్కెన పెల్లి నాగరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో డీఈఓ,ఎంఈఓ లాంటి అధికారులను అన్ని స్థాయిల్లో ఉపాధ్యాయుల ఖాళీలను ప్రభుత్వం సకాలంలో భర్తీ చేయాలన్నారు. ఢిల్లీలో అమలు చేస్తున్న విద్యా విధానం లాంటి విధానాలు ఇక్కడ అమలు చేయాలన్నారు. విద్యా కమిషన్ చైర్మన్, మహిళా కమీషన్ చైర్మన్ అలాగే ఇతర సంబంధిత కమిషన్ ల వారు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి క్షేత్ర స్థాయిలో గురుకులాలలో హాస్టల్ వసతులు భోజన వసతుల పరిస్థితి, పాఠశాలల, కళాశాలల పరిస్థితులను తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సుఖీభవ సంస్థ ప్రతినిధులు, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు నాంపల్లి గట్టయ్య, గురుకుల పేరెంట్స్ కమిటీ సెక్రెటరీ జనరల్ రేండ్ల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని టపాకాయల దుకాణం సీజ్

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలో అనుమతులు లేకుండా టపాకాయలను స్టాక్ ఉంచుకున్న చౌక్బారపు యాదగిరి అనే వ్యాపారి నుండి 4.37 లక్షల టపాకాయలను సీజ్ చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ గౌడ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా టపాకాయలను కలిగి ఉండరాదని అన్నారు. టపాకాయలు ఎవరు అమ్మాలనుకున్న ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అన్నారు .

# చందుర్తిలో పోలీస్ మీకోసం

సూర్య, చందుర్తి



చందుర్తి పోలీసుల అధ్వర్యం లో రామన్నపేట గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతు సైబర్ నేరాల పట్ల ప్రజలు అందరూ అవగాహన పెంచుకోవాలని మరియు అప్రమత్తంగా ఉండాలని మనిషి యొక్క అత్యాశా వలనే సైబర్ కేసు ల లో బాధితులు అవుతున్నారని సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు యువత గంజాయి మత్తులో పడి తన అమూల్యమైన భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని వాటి వల్ల జరిగే నష్టాల ను తెలుపుతూ గ్రామాల్లో మూఢనమ్మకాలు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో సిసికెమెర్లు ఏర్పాటు చేసుకోవాలని ఇట్టి సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ గురించి అవగాహన కల్పిస్తూ సీఐ జి.వెంకటేశ్వర్లు పోలీసు– మీకోసం కార్యక్రమంలో ఎ ఎస్సై బాపు పోలీస్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10 కోట్లు దాటిన బిజెపి సభ్యత్వం

### - మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు

సూర్య, జమ్మికుంట రూరల్

ప్రపంచ దేశాలకు భారతదేశం దిక్సూచి అని, అది భారత ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమైందని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. బిజెపి ఆన్ లైన్ సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని 211 పోలింగ్ బూతులలో ప్రతి ఇంటికి పోతూ సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనే యులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ముందు ఉందని, అదే విధంగా జమ్మికుంట మండలం విష యంలో కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేస్తున్నారని వారన్నారు. ఈ కార్య క్రమంలో సభ్యత్వ మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చిన్నమాది నరసింహా రావు, పుల్లూరు ఈశ్వర్, వాసుదేవ రెడ్డి, కైలాసకోటి గణేష్, భీమిలి కిషన్ రావు, కావిటి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.